# పరిమళించిన మానవత్వం

## ఎం. మస్తాన్ రెడ్డి




"మీ పెద్దక్కయ్య దగ్గర్నుండి" అంటూ సాయంత్రం ఇంటికి రాగానే ఉత్తరాన్ని అందించింది శ్రీమతి.

ఆత్రంగా ఆనందంగా ఆ ఉత్తరాన్ని విప్పి చదివిన నాకు వళ్లు జలదరించింది! నమ్మలేకపోయాను! మళ్లీ మళ్లీ చదివాను. ఎన్నిసార్లు చదివినా ఉత్తరం నిండా పరచుకున్న విషాదంలా ఆ వాక్యాలు మారలేదు.

రాయుడుగారు చనిపోయారు! పట్టపగలే అతడ్ని దారుణంగా హత్య చేశారు!

ఒక్కో వాక్యం గుండెల్లో మేకులా దిగింది! అలాగే కుర్చీలో కూలబడ్డాను! అర్ధాంగి కంగారు చూసి క్లుప్తంగా విషయం వివరించాను.

అండమాన్ దీవుల రాజధాని పోర్టుబ్లెయిర్‌లో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాను. ఇతర ప్రాంతాలకంటె ఇక్కడికి ఉత్తరాలు కొంత ఆలశ్యంగా అందుతాయి..... కర్మకాండ కూడా ఈ పాటికి అయిపోయి వుంటుంది.... రాయుడుగారు పోయారు! ఆ వాక్యం మళ్లీ తలచుకోగానే గుండెల్లో విషాదం కళ్లలో నీటి తెరలు అల్లుతోంది.

* * *

పోర్టు బ్లెయిర్ నుండి మద్రాసుకు వెళ్లే షిప్‌లో బయల్దేరాను. శ్రీమతితో పాటు పిల్లల్ని కేబిన్‌లో వదలి డెక్ మీది కొచ్చాను.

చుట్టూ సముద్రం! పైన కొబ్బరి చిప్ప బోర్లించినట్లు ఆకాశం! మధ్యలో ఎంత వేగంతో వెళుతుందో, ఏ దిక్కుకు వెళుతుందో తెలియకుండా పయనిస్తోంది ఓడ! నీళ్లలోకి చూస్తే అప్పుడప్పుడూ పైకి ఎగిరిపడే చేపలు! ఎప్పుడూ సముద్రయానాన్ని సరదాగా గడిపే నేను ఈసారి ప్రయాణంలో ఆ ఆనందాన్ని పొందలేకపోతున్నాను.

రాయుడుగారే కళ్లముందు కదులుతున్నారు!

* * *

మా కుటుంబానికీ, రాయుడి గారికీ ఎటువంటి రక్త సంబంధమూ లేదు. దూరపు బంధువు కూడా కాదు, ఆయన మీద నాకున్న అభిమానం తప్ప ఏ సంబంధమూ లేదు. ఆయనతో పరిచయం కాని, నోరు విప్పి ఒక్కసారైనా కనీసం మాట్లాడిన సంఘటన కూడా లేదు! అయినా మనుషుల్ని అభిమానించడానికి ఇవన్నీ అవసరం లేదు!

నాకు ఊహ తెలిసేటప్పటికి నన్ను ఆకర్షించింది రాయుడిగారి రూపం! వేషం, ఠీవి, పెదవుల మీద ఎప్పుడూ చెరగని చిరునవ్వు.... ఆరడుగుల అందమైన విగ్రహం! అయినా వినయంతో కాబోలు కాస్తవంగినట్లుంటారు! ఆయన దర్పం, హుందాతనాన్ని పెంచుతూ దర్జాగా ఆయన పక్కన నడిచే అల్సేషియన్ డాగ్! ముందూ వెనుకా మందీ మార్బలం! సామంత రాజులా ఉండేవారు! నా వయసు వాళ్లు ఆయన్ని చూడకముందే నాకు ఆ అవకాశం రావడానికి కారణం మా ఇల్లు మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉండడం.

ఆయన జీపు మీద వెళుతున్నప్పుడు, జీపు ఫర్లాంగు దూరంలో ఉండగానే ప్రత్యేకమైన హారన్ శబ్దం వినిపించేది. పెరట్లో స్నానం చేస్తున్నా, వంటింట్లో అన్నం తింటున్నా, పశువుల పాకలో గేదెలకు పాలు పితికే పాలేరు చాకచక్యాన్ని గమనిస్తున్నా, హారన్ వినిపించగానే రోడ్డు మీదికి



### అలాంటి ఆలోచన లేదు

సొగసు సుందరి సిమ్రాన్‌ను కమల్‌హాసన్‌తో మీ పెళ్లెప్పుడూ అని అడిగితే, అమాయకంగా ముఖం పెట్టి 'కమల్ నాకు కో-స్టార్ మాత్రమే. మా మధ్య ఎలాంటి ఎఫైర్ లేదు. అదంతా పుకార్లేనని' అంటోంది. నేనిప్పుడే పెళ్లి చేసుకోవాలనుకోవడం లేదు, ఇంకా చాలా మంచి పాత్రల్లో నటించాలని ఉంది' అని చెబుతోంది.

పరుగెత్తేవాణ్ని, పెద్దక్క నా వెంటే వచ్చేది!

మేం వాకిట్లో అరుగు మీద నిలబడడం, రాయుడుగారు జీపు నడుపుతూ మా గుమ్మం దాటేటప్పుడు మాకేసి చూసి, చిన్నగా నవ్వడం, నేనూ, అక్కా కేరింతలు కొడుతూ 'టాటా' చెబుతుంటే ఆయన ఆశీర్వదించినట్లు చేయి ఊపి వెళ్లడం, ఆయన అరచేతికున్న వజ్రపుటుంగరాలతో పాటు నా కళ్లు మెరవడం, అన్నీ ఒకేసారి జరిగేవి!

తోటి పిల్లలు ఆయన్ని దగ్గరగా చూడాలని, ఆ జమిందారీ దుస్తులను తాకాలనీ ఎంతో ఉత్సాహ పడేవారు.

ఓసారి ఊరి చివర ఆసుపత్రి భవనాన్ని రాయుడుగారు ప్రారంభిస్తున్నారని విని, ఎండను సైతం లెక్క చేయక అందరికంటే ముందుగా వెళ్లి ముందు వరుసలో నిలబడ్డాను. గుర్తు పట్టారో ఏమో తెలీదుగాని, తిరిగి వెళుతున్నప్పుడు నా తలపై చేయివేసి, కళ్లతో పలకరించి, అప్యాయంగా నవ్వారు. అప్పుడు ఆ పట్టుబట్టల పరిమళం నన్ను ఉక్కిరి బిక్కి చేస్తే, అతని మెడలోని పులిగోరు పతకం నా కళ్లలోని మెరుపులతో పోటీ పడింది!

'రాయుడుగారు నన్ను తాకారోచ్!' అంటూ పెద్దక్క ముందు గంతులేస్తుంటే వింతగా చూసింది నన్ను.

వయసుతో పాటు ఊహ పెరుగుతున్నప్పుడు, ఆయన మా ప్రత్యర్థి వర్గం నాయకుడనీ, ప్రతి పక్ష పార్టీ లీడరని తెలిసినా, ఊరి రాజకీయాల్లో ఎత్తుకు పై ఎత్తువేసి చిత్తు చేయగల నేర్పరి అని విన్నా, రాసలీలల్లో మునిగి తేలే రసికుడని, 'చిన్న ఇల్లు' కూడా ఉందని జనం చెవులు కొరుక్కుంటున్నా. తన మాటను వేద వాక్కులా, శాసనంలా అందరూ పాటించాలనే చండశాసనుడని అందరూ అనుకుంటున్నా, నా మదిలో ఆయన స్థానాన్ని ఎవరూ చెరపలేకపోయారు!

'ఎందుకురా! అతని మీద అంత అభిమానం? పైగా అతను మన ఎగస్పార్టీ లీడరాయె!' అంది ఓసారి పెద్దక్క.

'నీకర్థం కాదులే!' అన్నట్లు ఓ చూపు విసరి ఆమె మాటను పట్టించుకోనట్లు వెళ్లిపోయాను.

ఆయన ద్వారా మంచి జరిగిన వాళ్లు రాయుడు గార్ని దేవుడు అన్నారు. చెడు జరిగిందనుకునే వాళ్లు దెయ్యమన్నారు. పైకి కనిపించేంత మంచివాడు కాడని మరికొందరు..... ఎవరు ఎలా అనుకొంటున్నా ఆయన మీద నాకున్న ఆరాధనా భావం బలహీన పడడానికి నాకు మాత్రం ఏకారణమూ కనబడలేదు!

బాధ్యతలు పైబడి, ఆంధ్రలో ఉద్యోగం దొరక్క అండమాన్ దీవుల్లో ఉంటున్నా, ఉన్న ఊరికి వచ్చిన ప్రతిసారీ ఎలాగో ఒక లాగ దూరం నుంచే రాయుడుగార్ని చూసి సంబరపడేవాణ్ని.

'ఇక్కడున్నారా? మీ కోసం షిప్ అంతా వెదికాను!' అన్న శ్రీమతి పిలుపుతో ఉలిక్కిపడి గతంలోంచి వాస్తవంలోకి వచ్చాను.

* * *

ఓడ, రైలు, బస్సుల్లో ప్రయాణాలు ముగించి ఊరు చేరుకోగానే, హడావిడిగా లైబ్రరీ సెంటర్‌కు వెళ్లాను. వన్‌ఫార్టీఫోర్ సెక్షన్ అమల్లో ఉన్నట్లు, ఎక్కడా నలుగురు కలసి మాట్లాడుకోవడం లేదు! పంచాయతీ పార్క్ దాదాపు ఖాళీగా ఉంది. గూఢచారులు తిరుగుతున్నారని పరిచయస్తులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆప్తమిత్రులు అందించిన సమాచారం వల్ల విషయాలు అంతంత మాత్రంగా తెలిశాయి.

ఒకే కులానికి చెందిన రెండు వర్గాల ముఠా కుమ్ములాటలే ఆయన హత్యకు దారి తీశాయిట! ప్రత్యర్థి వర్గం వారు చెదును భూతద్దంలో చూపి, కల్లలకు కల్పన జోడించి, భూస్వామిగా ముద్రవేసి అడవుల్లోని 'అన్నలకు' కబురందించారుట!

రాయుడిగారి వద్ద ఒకప్పుడు అంగరక్షకుడిగా ఉన్న 'పులిగాడే' ప్రధాన సూత్రధారిట!

కుక్కను కట్టేసి ఉన్న సమయం చూసి, రాయుడిగారి ఏకైక పుత్రుడు 'అబ్బాయిగారు' మేడ మీద గదిలో విశ్రాంతి తీసుకుంటున్న అదను చూసి, ఊరిజనాన్ని పొగ బాంబులతో బెదిరించి రాయుడిగార్ని అంతం చేశారుట! అసలు వాళ్లు అదృశ్యం కాగా, పులిగాడు మాత్రం పట్టుబడి పోలీసు కస్టడీలో వున్నాడుట!

కళ్లముందే యజమాని ఘోరంగా హత్యకు గురౌతుంటే, కట్టేసి వున్న పెంపుడు కుక్క అరచి, అరచి అప్పటి నుండి ఆహారం ముట్టక రాయుడిగారి దశ దిన కర్మ వరకూ దిగులుగా బతికి ఆపై ప్రాణాలు విడిచిందట!

అంత్యక్రియలకు ఊరు ఊరంతా కదిలిందట! గుండెలు బాదుకుని ఏడ్చేవాళ్లు, ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిన వాళ్లు కొందరు కాగా, అతని అనుచరులు మాత్రం ఆవేశంతో కుతకుత లాడిపోవడాన్ని గమనించి ప్రత్యర్థి వర్గపు మనుషులుగా ముద్రపడిన వాళ్లు ఊరి నుంచి


### ప్రీతి తెలివి

సొట్టబుగ్గల ప్రీతీజింతా 'దిల్ హై తుమ్‌హారా'లో మహిమా చౌదరి రోల్‌ను తగ్గించి ఎక్స్‌ట్రాఅయ్యేలా చేసిందని అంటున్నారు. ఆ సినిమా డైరెక్టర్ కుందన్‌షాతో తనకున్న సంబంధాలను అడ్డుగా పెట్టుకుని మహిమా రోల్‌ను తగ్గించి చూపించడానికి ఒత్తిడి తెచ్చింది. దీనితో మహిమ హీరోయిన్‌కి బదులు ఎక్స్‌ట్రా అయింది.



## దురదృష్టం

ఈషాడియోల్‌కు తల్లిదండ్రుల అండ పుష్కలంగా ఉన్నా అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఇప్పటివరకూ నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తాపడ్డాయి. అయినా హేమమాలిని ఇండస్ట్రీలో తనకున్న పేరును ఉపయోగించి కూతురికి పుష్కలంగా అవకాశాలు ఇప్పిస్తూనే ఉంది. 'క్యా దిల్‌నే కహా'లో ఈషాడియోల్ పెరఫార్మెన్స్‌ను చూసిన సంజయ్ ఖాన్ తన సొంత చిత్రం నుంచి ఆమెను తొలగించి తారాశర్మను పెట్టుకున్నాడట. *(తారాశర్మ ఈషాడియోల్‌కు ఏమాత్రం తీసిపో దంటున్నారు బాలీవుడ్ ప్రముఖులు.)*



పరారయ్యారుట!

చిన్నప్పటి నుంచీ క్రమశిక్షణతో, ఆధ్యాత్మిక చింతనతో పెరిగిన అబ్బాయిగారే దుఃఖాన్ని దిగమింగుకుని జరపాల్సిన కార్యక్రమాలను జరిపించారుట. రాయుడిగారి అనుచరులు ఎటువంటి ప్రతీకార చర్యకూ పాల్పడకుండా అడ్డుకుని, ఎవరికీ ఎటువంటి అపకారం తలపెట్టవద్దని ఆదేశించారుట.

రాయుడిగారి హత్య నుండి అంత్యక్రియల వరకూ రహస్యంగా ఊళ్లోనే ఉన్న 'అరణ్యవాసులు' ప్రజా స్పందనను చూసి పశ్చాత్తాప పడ్డారని విన్నాను. జన ప్రవాహంలో రాయుడిగారిపై పెల్లుబికిన అభిమానం అందరికళ్లల్లోనూ కన్నీళ్లయి ప్రవహిస్తుంటే, తాము తప్పు చేశామేమోనని ఒక దశలో 'వాళ్లు' బాధ పడినట్లు హోటల్లో నాయర్ బాబాయ్ మెల్లగా చెప్పాడు.

కేరళ నుండి వచ్చి నేను పుట్టకముందు నుంచే మా ఊళ్లో స్థిరపడిన ఆయన - 'ఎంత గొప్ప వాడైనా మనిషి భగవంతునిలా పూజించేందుకు అనర్హుడని చెప్పే ఈ ప్రజలు, ఎంత చెడ్డవాడైనా చంపేందుకు అర్హుడని ఎలా నిర్ణయిస్తారు' అని తనలో తానే అనుకుంటున్నట్లు ప్రశ్నించాడు. అతని తెలుగులాగే ఆ మాటలోని భావనూ నాకు అర్థం అయ్యీ అవనట్లనిపించింది.

* * *

తాను చేసిన [illegible] తెలుసుకున్న పులిగాడు పోలీసు స్టేషన్ [illegible] కుమిలి ఏడుస్తున్నాడుట! ఇంటరాగేషన్ పేరిట పోలీసులు పెట్టే హింస తన నేరానికి సరిపడా శిక్ష కాదంటున్నాడుట! పోలీసులకు మాత్రం పెదవి విప్పి ఒక్క వాక్యమూ చెప్పలేదుట! అలా చెప్పొద్దని పులిగాడ్ని ఆదేశించిందీ అబ్బాయిగారేనుట!

నాలో ఒకవైపు ఆశ్చర్యం! మరో వైపు ఉత్కంఠ!

ఈ దారుణ సంఘటనకు ప్రత్యక్ష సాక్షి అయిన అబ్బాయిగారు, ఈ సంఘటనతో పులిగాడికి ఎటువంటి సంబంధమూ లేదని, వాడు తన తండ్రిగారి అంగరక్షకుడని పోలీసులకు స్టేట్‌మెంట్ ఇవ్వడం నాకు అర్థం కాని వ్యూహం!

అందుకే పెద్దగా పరిచయం లేకున్నా నా యీడు వాడే అయిన నా అభిమాన రాయుడుగారి అబ్బాయిని కలుసుకుందామని చిన్న కోటలా వుండే వారి పెద్ద బంగళాకు బయల్దేరాను.

* * *

ఊరి రాజకీయాలతో నాకు ఎటువంటి సంబంధమూ లేకపోయినా ఆ ఇంట్లో వారి దృష్టిలో నేను వారి ప్రతిపక్ష పార్టీకి చెందిన వాడ్ని! అయినా నన్నెవరూ అక్కడ అడ్డగించలేదు!

ఊరికి దూరంగా వుంటూ ఉద్యోగం చేసుకుంటున్న నేను, వారి ఉనికిని ఏమాత్రం ప్రభావితం చేయలేనన్న ఆలోచనో?.... రాయుడిగారి తరువాత అన్ని కార్యాలూ చక్క బెడుతున్నా అబ్బాయిగారి ఆదేశాలో తెలియదు గాని అందరూ నారాకకు అంతరార్థం వెదుకుతూ నన్ను చూస్తూ ఉండిపోయారు.

హాల్లో అడుగుపెట్టగానే గోడమీద మేకుల్తో దిగ్గొట్టిన అడవి దున్నపోతు తల చూపరులకు భయం గొల్పేదిగా ఉంది! ఓ మూల రాయుడిగారి నిలువెత్తు ఫొటో క్షణ కాలం ఆయన ఉన్నరేమోనన్న భ్రమ కలిగించింది! ఫొటోకు వేలాడుతున్న గులాబీల మాల, ఫొటో ముందు వెలుగుతున్న అగర్‌బత్తిలు.... హాల్లో తుఫాను వెలసిన తరువాత ప్రశాంతతలా ఉంది వాతావరణం.

హాల్లోని సోఫాలో బెరుగ్గా కూర్చున్నాను.

పూజ ముగించుకుని అప్పుడే పూజ గదిలోంచి బయటకు వచ్చిన అబ్బాయిగారు, నన్ను చూసి అంత విషాదంలోనూ చిరునవ్వు నవ్వారు.


అదే నవ్వు! రాయుడిగారి నవ్వు! అపరిచితులను సైతం 'బావున్నారా?' అంటూ తెలిసిన ఆత్మీయుల్ని పలకరించినట్లుండే నవ్వు!


ఊళ్లోని ప్రతి వ్యక్తి పుట్టు పూర్వోత్తరాలు తెలిసిన ఆ కుటుంబానికి నా పరిచయం అవసరం లేదని నాకు తెలుసు.

విషయం వేరుగానే కదిపాను -

'ఏంటబ్బాయిగారూ ఇదంతా? ఎలా జరిగింది?' నా గొంతులో నాకు తెలియకుండానే జీర ధ్వనించింది.

అబ్బాయిగారి ముఖంలో విషాద రేఖలు -





## సారంగపాణి మృతి

వర్ధమాన గాయకుడు, సంగీత దర్శకుడు అయిన సారంగపాణి మృతి చెందారు. 'పిట్లలదొర' చిత్రం ద్వారా తెలుగు సినీ రంగానికి పరిచయం అయిన సారంగపాణి, స్వస్థలమైన వరంగల్‌కు వెళ్ళడానికి సెప్టెంబరు 1 రాత్రి 10.40కి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. ఏడో నెంబర్ ప్లాట్‌ఫాంపై ఉన్న మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ఎక్కే ప్రయత్నంలో ఆయన ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీనితో కాళ్ళు రెండూ పూర్తిగా తెగిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. బాబూమోహన్‌పై చిత్రీకరించిన 'ఇంత కూరుంటెయ్యమ్మో' అన్న పాటతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. సారంగపాణి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

'అంతా పీడ కలలా ముగిసిపోయింది మిత్రమా!' మాటల్లో మాత్రం ఏ భావమూలేని నిర్లిప్తత.

అనుబంధపు ప్రశ్న వేయకుండానే "చెప్పండి!" అన్నట్లు సోఫాలో ముందుకు జరిగి కూర్చున్నాను.

'ఆయన మరణం మా కుటుంబానికి తీరని లోటు! బతికుండగా ఆయన విలువేమిటో తెలుసుకునే నా ప్రయత్నం ఇంకా పూర్తి కాలేదు, వందలాదిమంది ఆయన్ని పొగుడుతుంటే ఆ తండ్రికి కొడుకు నైనందుకు గర్వపడుతున్నాను...' అబ్బాయిగారు చెప్పడం పూర్తి కాలేదు.

'మీ నాన్నగార్కి కూడా ప్రాణం తీసేంత శత్రువులుంటారనుకోలేదు...." అన్నాను.

'భగవంతుడైన కృష్ణుడికే అధిక శాతమైన కౌరవులు శత్రువులు...! భగవంతుడు కనుక కౌరవ సభలో దుష్టచతుష్టయం తల పెట్టిన హత్యాయత్నం నుంచి తప్పించుకోగలిగాడు, మానవ మాత్రుడైన మా తండ్రిగారేపాటి?...' దుఃఖం ఆపుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొద్దిసేపాగి ఆయనే అన్నారు.

'నిరాయుధుడైన అభిమన్యుడ్ని వధించినట్టు, కుట్ర పన్నారు.... ఇంతమందిమి ఉండి నిస్సహాయులయ్యాం..... మా నాన్నగారిలో లోపాలుండొచ్చు..... కానీ హతమార్చాల్సినంత అపరాధి కాదాయన!' దుఃఖంతో గొంతు మూగబోయింది.

అప్రయత్నంగా నా కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి!

కొద్ది క్షణాల్లోనే అబ్బాయిగారు తేరుకున్నారు. పక్క నున్న ఓ వ్యక్తి వైపు చూశారు. అతను లోనికి కదిలాడు!

'పులిగాడు దోషి కాదని మీరు విడిపించే ప్రయత్నం చేయడం....'

నా మాట పూర్తి కాలేదు -

'చెప్పి ఏం ప్రయోజనం? వాడిని ఉరి తీసినంత మాత్రాన మా నాన్నగారు బ్రతికొస్తారా?' రెండు వర్గాల మధ్య వైరం సమసిపోతుందా?... దీనికి సూత్ర ధారులు, ఇందులో పాత్ర ధారులు ఎవరన్నది బహిరంగ రహస్యమే....! ప్రలోభ పెట్టి పులిగాడ్ని వాడుకున్నారు.... అంతే!'

'అయితే వాడి మీద మీకు కోపం....?'

'లేదు! ఎందుకుండాలి? లోపం సమాజంలో ఉంది!, దాన్ని సంస్కరించి మార్చే శక్తి ప్రస్తుతానికి నాకు లేదు, మీ లాంటి వారి పగ, ద్వేషం, మీ వరకో, మీ కుటుంబ సభ్యుల వరకో, అంతకూ మించితే మీ వీధి, మీ పేట వరకూ పరిమిత మౌతాయి, కానీ.... రాయుడిగారి అబ్బాయిగా నేను పగ తీర్చుకోదలిస్తే, అది మురా కక్షలకు దారి తీసి.... ఊరు రెండుగా చీలి, వల్లకాడవుతుంది! ఊరి వారి సమస్యల కోసం నాన్నగారు బలయ్యారు! నేను ఊరినే బలి చేయదలచుకోలేదు!

'మీ క్షమా గుణంతో పులిగాడ్ని కాపాడి మీ శ్రేయోభిలాషులకు అసంతృప్తి కలిగించిన వారౌతారేమో....?'

'జనం నాడి తెలుసుకున్న అగంతకులు తమకు తప్పుడు సమాచారం అందించినందుకు ప్రత్యర్థి నాయకులను హెచ్చరించి వెళ్లారని తెలిసింది.... ఇప్పుడు పులిగాడ్ని శిక్షించినంత మాత్రాన.... మా తల్లిగారి పసుపు కుంకుమలు తిరిగి వస్తాయా....? మా వాళ్లకు నేను నచ్చ జెప్పగలను... చట్ట వ్యతిరేకంగా 'వాళ్లు' ఒక హత్య చేస్తే చట్టపరంగా నేను మరో హత్య చేయించలేను...' అలసినట్లు సోఫాలో వెనక్కి వాలారు.

కొద్దిసేపటి క్రితం లోనికి వెళ్లిన వ్యక్తి ట్రేలో రెండు కప్పుల కాఫీ తెచ్చి మా ముందు పెట్టాడు.

'పులిగాడు క్షమార్హుడే అనుకుందాం....! ఇక ముందయినా వాడు మారతాడన్న నమ్మకమేంటి?'

'మారితే వాడి వాళ్లు, ఊరి వాళ్లు సంతోషిస్తారు.... వాడిని సంపూర్ణంగా మార్చేశక్తి వంతుడ్ని కాను, కాని మా నాన్నగారి మీదే పూర్తిగా ఆధారపడి బతుకుతున్న కొన్ని కుటుంబాల బాధ్యత, భవిష్యత్తు నేను స్వీకరిస్తున్నాను.'

'ఇంత చిన్న వయస్సులో.... మీలో ఇంత క్షమా గుణం.....'

'పెద్దమాట! గురుకులంలో ప్రాథమిక విద్యనభ్యసించి, పోస్టు గ్రాడ్యుయేట్‌నై, సంప్రదాయ కుటుంబంలో పుట్టి, క్రమ శిక్షణతో పెరిగిన నాకు మనుషులు ప్రలోభాలకు లొంగిపోయి, క్షణికావేశంలో ఎలా ప్రవర్తిస్తారో తెలుసు.... నేను చదివిన పుస్తకాలు, పెరిగిన వాతావరణం నాకు ఈ జీవన విధానాన్నే నేర్పాయి అంతే!, రేపు కోర్టులో సాక్ష్యం చెప్పి పులిగాడ్ని విడుదల చేయాలి!' అంటూ సోఫాలో కొద్దిగా కదిలారు.

ఆయనలో మూర్తీభవించిన మానవత్వం కనిపించింది నాకు.

ఇంక అబ్బాయిగారికి మాట్లాడడం ఇష్టం లేదని ఆ కదలికలో స్పష్టమయింది!

నేను వచ్చిన పని పూర్తయింది. అబ్బాయిగారికి మన స్ఫూర్తిగా నమస్కరించి, వెళతానన్నట్లు సోఫాలోంచి లేచాను.

తనూ సోఫాలోంచి లేచి నాతో కరచాలనం చేసి 'ఎప్పుడు ఊరికి వచ్చినా మా ఇంటికి తప్పకుండా వస్తూండండి!' అన్నారు.

తేలిక పడిన మనసుతో బంగళా బయటకు నడిచాను.

* * *

ఏది ఆగినా, ఎవరు పోయినా కాలం ఆగదు! రోజులు నెలలయ్యాయి, నెలలు సంవత్సరాలయ్యాయి. అబ్బాయిగారి మానవత్వం మా ఊళ్లోనే కాదు ఆ నియోజక వర్గంలోనే పరిమళిస్తోంది! ఇప్పుడు అబ్బాయిగారు మా నియోజక వర్గం శాసన సభ్యుడే కాదు, రాష్ట్ర కేబినెట్‌లో మంత్రి! మా నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం కొనియాడడం జాతీయ ఆంగ్ల పత్రికల్లో వార్తలుగా చదువుతున్నప్పుడు వళ్లు పులకరిస్తుంది!

పులిగాడు అలియాస్ పుల్లన్న జనజీవన స్రవంతిలో కలసి పుల్లన్న అలియాస్ పుల్లారావుగా మారి, రెండెకరాల మాగాణి సాగు చేసుకుంటూ అబ్బాయిగారి ముఖ్య అనుచరుడిగా ఉంటున్నాడు. పరిమళిస్తున్న మానవత్వం ఎంతమంది పుల్లారావులను తీర్చి దిద్దుతుందో?